# అసలు కారణం

మానసకు ఈ మధ్య ఎందుకో చాలా అసంతృప్తిగా అనిపిస్తోంది.

ఈ కాలంలో సిటీలో కాలేజీలో చదువుకునే అమ్మాయికి అసంతృప్తి ఫీలయ్యే పరిస్థితి అసలు ఉంటుందా?

నేడు సిటీలో చదువుకునే చాలా మంది అమ్మాయిల దినచర్యకు మానస దినచర్యకు పెద్ద తేడా ఏమీ ఉండదు.

ఐదింటికి లేచి కాసేపు వాకింగ్‌కి వెళ్లొచ్చి, ఆ తర్వాత ఎంసెట్ కోచింగ్ క్లాసెస్‌కి వెళ్లి అటు నుండే కాలేజీకి వెళ్లి కాలేజీ వదిలాక కాసేపు ఇంటర్నెట్ కేఫ్‌లో కూర్చుని, ఇంటికి రాగానే కాసేపు క్లాస్ పుస్తకాలు చదువుకుని భోంచేశాక నిద్రొచ్చేవరకూ ఛానల్స్ మార్చుకుంటూ గడిపి, ఆ తర్వాతే బెడ్ ఎక్కుతుంది.

నిజం చెప్పాలంటే తనది చాలా బిజీ షెడ్యూల్.

ఈ మధ్య కాలంలో సిటీలోని కాన్వెంట్ పిల్లల నుండి కరెన్సీ చుట్టూనే జీవితాలనుకునే పెద్దల వరకూ అందరూ బిజీగానే ఉంటున్నారు.

బిజీ...బిజీ...బిజీ!

మనిషి తీరికగా ఉంటే అసంతృప్తి ఉంటుంది గానీ, బిజీగా ఉంటే అసంతృప్తికి అసలు తావే లేదు.

ఎంత బిజీ అయినా మనిషి నిరంతరం పనిచేస్తూనో, కాలక్షేపంలో మునిగిపోయో ఉండలేడు. ఎప్పుడో ఏ నిమిషమో, ఏ అర్ధగంటో, ఎంతో కొంత తీరిక దొరక్క పోదు. ఆ కొద్దిపాటి టైమ్‌లోనే అది బోరో లేక అసంతృప్తో అర్థంకాని ఫీలింగ్ తనను ఇబ్బంది పెడుతోంది.

ఓ సాయంత్రం ఇంటర్నెట్ కేఫ్‌లో కాసేపు గడిపి ఇవతలకు వస్తున్నప్పుడు మానస ఈ విషయాన్నే తన ఫ్రెండ్ యామినితో అంది.

మానస నోట ఆ మాట విని యామిని ఆశ్చర్యపోయింది.

“నీకూ...నీకూ ఈ మధ్య అలాంటి ఫీలింగ్ కలుగుతోందా?”

“నీకూ అంటే?” ఈసారి ఆశ్చర్యపోవడం మానస వంతయింది.

“నాకూ ఈ మధ్య లైఫ్ చాలా బోర్‌గా అనిపిస్తోంది. ఏదో తెలియని అసంతృప్తి ఎందుకో తెలియదు...దేనికో తెలియదు.”

“వాటర్...వాటర్...ఎవ్రీవేర్...” అన్నట్టు, ఈ అసంతృప్తి ఫీలింగ్ ఒకరికి తెలియకుండా మరొకరిలో మెల్లగా డెవలప్ అవుతోంది. ఎందుకిలా?

* * *

మానస ఇంటికెళ్లింది.

ఆమె తండ్రి అడిగాడు. “ఏంటీ మరో నెల రోజుల్లో ఎంసెట్ ఎగ్జామ్స్ పెట్టుకుని ఇంటర్నెట్ కేఫ్‌లకు వెళుతున్నావ్?”

“జస్ట్...జస్ట్! రిలాక్స్ కోసం డాడీ.”

“ఏ మనిషయినా పనిలోనే రిలాక్స్ కావాలి. రిలాక్సేషన్ కోసం పనులు వెతుక్కోకూడదు.”

మానస తన బెడ్‌రూమ్‌లోకి వెళ్లిపోయింది.



మర్నాడు కాలేజీకి వెళ్తే తన బాయ్‌ఫ్రెండ్ కరుణాకర్ మరో అమ్మాయిని బైక్ మీద ఎక్కించుకుని సినిమాకెళ్లడం కనిపించింది.

ఆమె కాలేజీలో ఓ చెట్టుకింద భావరహితంగా నిలబడిపోయింది.

బుద్ధుడికి బోధివృక్షం కింద జ్ఞానోదయమయిందట.

అది బోధివృక్షం కాదుగానీ ఆమెకు హఠాత్తుగా తోచింది. తనెందుకు అసంతృప్తిగా ఫీలవుతుందో అర్థమైంది.

మానస ప్రశాంతంగా నవ్వింది.

అప్పుడే అటుగా వచ్చిన యామిని ఆమె నవ్వు చూసి అడిగింది.

“మానసా! ఎందుకు నవ్వుతున్నావ్?”

“నాలోని లేదు...కాదు... మనందరిలోని అసంతృప్తికి కారణం నాకు అర్థమయింది.”

యామిని చాలా క్యూరియాసిటీగా అడిగింది. “మనందరిలోని అసంతృప్తికి కారణమా? ఏమిటది?”

మానస చెప్పింది. “ప్రస్తుతం నగర జీవితంలో ఏ వ్యక్తీ తన కోసం, తన ఆనందం కోసం బ్రతకడం లేదు. ఇతరుల కోసం, ఇతరులను మెప్పించడం కోసమే బ్రతుకుతున్నాడు. నాకు ఎంసెట్ రాయడం ఇష్టం లేదు. కానీ మా నాన్నగారి కోసం చదువుతున్నాను. నా బాయ్‌ఫ్రెండ్ మనసు నిలకడ లేనిదని నాకు తెలుసు. ఐనా అతడిని మెప్పించడం కోసం నిరంతరం ప్రయత్నించేదాన్ని...మరి నా కోసం నేనుగా బ్రతకకుండా ఇతరుల కోసం బ్రతికే నాకు మనసులో అసంతృప్తి కాక అసలు సిసలు ఆనందం ఎలా ఉంటుంది?”

తన మనసును కూడా చదివాక “అది నిజమేనని ఒప్పుకుంది” యామిని.

**-పి.సుభాషిణి (హైదరాబాద్)**


## VAAGDEVI BHAVISHYA VAANI

ASTRONUMERO PALMISTRY & VAASTHU CONSULTANCY

*(formerly famous as NUMERO-PALMIST's NEST)*

402, VAJRA KAALI, S.P.ENCLAVE,D.D.COLONY,
SHIVAM ROAD, HYDERABAD 500007 (A.P.)

Ph: 040-27667234, 27427587, Cell: 9246189827. 9393391236

**EXPERIENCE WONDERS THE ACE FUTUROLOGIST**

**Very Popular Powerful Astro Numero Palmist, Face Reader Graphologist, Vaagdevi Upasak, Arkavidya Originator, Vedic Spiritual Counsellor, Aura Chakra Reader, Mantra Tantra Yantra Gemstone Charmer and Vaasthu Supremo since 1979. Regular consultations by appointment only**

**THOUSANDS INITIATED INSPIRED SATISFIED CLIENTS**